బీబీనగర్ హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ శోభారాణి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జడ్పీ సీఈఓ శోభారాణి

బీబీనగర్, జూన్ 27 : హాస్టల్ విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని, నాణ్యమైన ఆహారం అందించాలని జడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండలంలో ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, వంట గదిని, పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మందడి ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు పెంచాలి.. పర్యావరణాన్ని పరిరక్షించాలి

సదస్సులో మాట్లాడుతున్న శివలింగం

మోటకొండూర్, జూన్ 27 : ప్రతిఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని యాక్షన్ ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిపెండర్, పీపుల్ మానిటరింగ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు సురుపంగ శివలింగం అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీరావు బాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ జ్యోతితో కలిసి వాతావరణ మార్పులపై విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివలింగం మాట్లాడుతూ వాతావరణ విపరీత మార్పుల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని.. గాలి, నీరు కాలుష్యం అవుతాయని తెలిపారు. విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కల పెంపకంతో వాతావరణ అతి మార్పులను అరికట్టవచ్చని సూచించారు. ప్రతి విద్యార్థి బాధ్యతతో మొక్కలు నాటాలన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న వీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి

సహకార సంఘంలో సభ్యుల సంఖ్య పెరుగడం హర్షణీయం

ఆత్మకూరు(ఎం), జూన్ 27 : సహకార సంఘంలో గతంలో 3వేల మంది సభ్యులు ఉండగా.. ఇప్పుడు 6,940కి పెరుగడం హర్షణీయమని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై నుంచి వచ్చే నూతన చట్టాలపై బార్ అసోసియేషన్ సభ్యులు, జడ్జిలు, ప్రజలతో విస్తృతంగా చర్చ జరుపాలన్నారు. టాడా, పోటా వంటి ప్రత్యేక చట్టాలను జనరల్ చట్టాలుగా మార్చి అదే తీవ్రతను దేశ పౌరులందరిపై అమలు చేసి పౌర హక్కులను కాలరాయడమే ఈ చట్టాల అసలు ఎజెండా అని తెలిపారు. ఆ చట్టాలకు వ్యతిరేకంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడువు సోమయ్య, తడక మోహన్, పాల్వంచ జగతయ్య, సహాయ కార్యదర్శులు బొల్లెపల్లి కుమార్, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, కిషన్, ఎండీ నిహాల్, మల్లేశం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి కృష్ణవేణి

పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేయాలి

మోత్కూరు, జూన్ 27 : పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం అంగన్‌వాడీ టీచర్లు పని చేయాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి కృష్ణవేణి అన్నారు. ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 3-6 సంవత్సరాల్లోపు పిల్లలకు ఆటాపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించాలన్నారు.

కార్యక్రమంలో సీడీపీఓ జ్యోత్స్న, సూపర్‌వైజర్లు కందుకూరి మంగమ్మ, జ్యోతమ్మ, మధురమ్మ, శమీమ్, యాక్‌పాషాబేగం పాల్గొన్నారు.

క్రిమినల్ మేజర్ చట్టాలను వ్యతిరేకించాలి : ఐలు

భువనగిరి అర్బన్, జూన్ 27 : వచ్చే నెల 1నుంచి అమల్లోకి వస్తున్న మూడు మేజర్ క్రిమినల్ చట్టాలను వ్యతిరేకిస్తున్నామని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై నుంచి వచ్చే నూతన చట్టాలపై బార్ అసోసియేషన్ సభ్యులు, జడ్జిలు, ప్రజలతో విస్తృతంగా చర్చ జరుపాలన్నారు. టాడా, పోటా వంటి ప్రత్యేక

అనుమతి లేని స్టిక్కర్లు అంటించిన స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

భువనగిరి అర్బన్, జూన్ 27 : ప్రభుత్వ అనుమతి లేని కోర్సుల పేర్లు రాసి, స్టిక్కర్లు అంటించిన ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలని టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరెపల్లి రాము అన్నారు. అనుమతి లేని బస్సులను సీజ్ చేయాలని కోరుతూ టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీటీఓ సాయికృష్ణకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం ప్రభుత్వ గుర్తింపు లేకుండా ఐఐటీ, మెడిసిన్, ఎంసెట్, కాన్సెప్ట్, టెక్నో అని వివిధ రకాల కోర్సుల స్టిక్కర్లను బస్సులపై అంటిస్తున్నారని తెలిపారు. అలాంటి అనుమతి లేని బస్సులను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై డీఈఓను వివరణ కోరగా.. గుర్తింపు లేదని చెప్పారని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి సిద్ధగోని ధనుంజయ, నాయకులు శ్రీనివాస్, సైదులు, సాయి పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో కొబ్బరికాయలు కొట్టే వ్యక్తి చేతివాటం

యాదగిరిగుట్ట, జూన్ 27 : యాదగిరి కొండపై ఉచిత క్యూలైన్‌లో కొబ్బరికాయలు కొట్టే వ్యక్తి చేతివాటం చూపించాడు. రూ.150 దర్శనాలకు వెళ్లే భక్తులు దారితప్పి ఉచిత దర్శనం క్యూలైన్‌లోకి రాగా.. అక్కడే కొబ్బరికాయలు కొట్టే స్థలంలో తాత్కాలికంగా పనిచేసే రాజు అనే వ్యక్తి భక్తుల నుంచి రూ.150 టికెట్లను తీసుకుని ఉచిత దర్శనాల గుండా ఆలయంలోకి పంపిస్తున్నాడు. గురువారం సుమారు 40 టికెట్ల వరకు తీసుకున్నట్లు సమాచారం. తూర్పు రాజగోపురం నుంచి ప్రత్యేక దర్శనాల లైన్‌లో వెళ్లాల్సిన భక్తులు ఉచిత దర్శనాల లైన్‌లో వెళ్లడమేంటని కొందరు ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఈ వ్యవహారం బయటపడింది. ఘటనపై విచారణ చేపడుతున్నామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆలయ అధికారులు వెల్లడించారు.

యాదగిరీశుడికి వైభవంగా నిత్యోత్సవాలు



మాఢ వీధుల్లో భక్తప్రహ్లాద నాటక ప్రదర్శన

యాదగిరిగుట్ట, జూన్ 27 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల నిత్యోత్సవాలు వైభవంగా సాగాయి. గురువారం తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా సాగింది. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతు చేపట్టారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.20,97,264 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. స్వామివారి సన్నిధిలో వినాయక నాట్యమండలి సురభి వారు నిర్వహించిన నాటక ప్రదర్శన అలరించింది. కొండపైన ఉత్తర మాఢవీధుల్లో గల కల్యాణ మండపంలో మొదటి రోజు భక్త ప్రహ్లాద నాటకం అద్భుతంగా నిర్వహించారు.

హుండీ ఆదాయం రూ.3,49,47,177

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ హుండీ ఆదాయం మూడు కోట్లు దాటిందని అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. గురువారం కొండ కింద వ్రత మండపంలో 30 రోజుల హుండీని లెక్కించారు. నగదు రూ.3,49,47,177, మిశ్రమ బంగారం 166 గ్రాములు, మిశ్రమ వెండి 4కిలోల 750 గ్రాములు వచ్చిందని తెలిపారు. 1,163 అమెరికా డాలర్లు, 5 ఆస్ట్రేలియా డాలర్లు, యూఏఈకి చెందిన 210 దిరమ్స్, నేపాల్‌కు చెందిన 400 రుపీస్, సింగపూర్‌కు చెందిన 40 డాలర్లు, కువైట్‌కు చెందిన 2 దినర్, కతర్‌కు చెందిన 60 రియల్, ఒమన్‌కు చెందిన 200 బైసతోపాటు పోలాండ్, మారిషస్, శ్రీలంక దేశాలకు చెందిన కరెన్సీ హుండీకి చేరినట్లు వారు వెల్లడించారు.

పాల సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం

పాల సంఘం చైర్మన్‌తో నూతన డైరెక్టర్లు

రామన్నపేట, జూన్ 27 : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో గురువారం జరిగిన మదర్ డెయిరీ డైరెక్టర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన పగడాల రవిశంకర్, సింగనబోయిన అశోక్ విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగనబోయిన సత్యనారాయణను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రాస వెంకటేశం, గర్దాసు కరుణాకర్, పగడాల వెంకటేశం, గొర్ల సత్యనారాయణ, గర్దాసు దామోదర్, కొలగాని పాండు, తెడ్డు కవిత, సుజాత పాల్గొన్నారు.

జీవన ఎరువుల వినియోగంతో అధిక దిగుబడి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సేవ్ ఫౌండేషన్ సీఈఓ కృష్ణ

భూదాన్ పోచంపల్లి, జూన్ 27 : జీవన ఎరువుల వాడకంతో భూమిని సారవంతం చేసి అధిక దిగుబడి సాధించవచ్చని సేవ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ మూల కృష్ణ అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్నారు. అధునాతన పనిముట్లను వాడటం ద్వారా రైతు మీద పని భారం పడకుండా కూలీల ఖర్చు తగ్గించగలుగుతామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ఆర్గానిక్ వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జీవన ఎరువుల తయారీని ప్రాక్టికల్‌గా చూపించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామానంద సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి, సంస్థ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్ష కమిటీ కన్వీనర్ వీరేశం

ఆలేరు రూరల్, జూన్ 27 : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఆలేరులో గురువారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం మాట్లాడారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారని, గెలిచి ఏడు నెలలు అవుతున్నా ఇంతవరకు ఏమీ చేయలేదని అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన ఆలేరు ప్రాంతం అభివృద్ధి జరుగాలంటే రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు కావాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రభుత్వ ప్రకటన ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాచకొండ జనార్దన్, ఎండీ సలీమ్, చెక్క వెంకటేశ్, మొరిగాడి చంద్రశేఖర్, కామడి ఉప్పలయ్య పాల్గొన్నారు.

సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

బెల్లం పానకం పారబోస్తున్న పోలీసులు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 27 : సారా తయారీ స్థావరాలపై దాడులు చేసి 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు రామన్నపేట ఎక్సైజ్ సీఐ బాలాజీనాయక్ తెలిపారు. మండలంలోని కడీలబావి తండాలో ఎక్సైజ్, స్థానిక పోలీసులు కలిసి గురువారం సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. సారా తయారు చేస్తున్న ఆంబోతు శీలా, కాట్రోతు బుజ్జి దగ్గర పది లీటర్ల సారా, 200లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ నాయక్, నారాయణపురం ఎస్ఐ జగన్ పాల్గొన్నారు.

పెద్దకందుకూరు పాల సంఘం చైర్మన్‌గా నాగేంద్రస్వామిగౌడ్

యాదగిరిగుట్ట : నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న పాడి రైతులు

యాదగిరిగుట్ట, జూన్ 27 : పెద్దకందుకూరు పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం చైర్మన్‌గా సీసా నాగేంద్రస్వామి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో ఎన్నికల అధికారి గుజ్జ బలరాం ఆధ్వర్యంలో గురువారం కొత్త కమిటీని ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా వట్టిపల్లి బాలరాజు గౌడ్, కేతావత్ జయరాంనాయక్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీసా మనోహర్‌గౌడ్, నాయకులు రమేశ్, వెంకటేశ్, ఉపేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రఘునాథపురం సొసైటీ చైర్మన్‌గా రమేశ్

రాజాపేట : మండలంలోని రఘునాథపురం పాల సొసైటీ చైర్మన్‌గా వండ్లకొండ రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, పాల ఉత్పత్తిదారులు రమేశ్‌ను సన్మానించారు.

ఆస్తి పన్ను చెల్లింపునకు 30వరకు గడువు

భువనగిరి అర్బన్, జూన్ 27 : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును పెనాల్టీ లేకుండా చెల్లించేందుకు ఈ నెల 30వరకు గడువు ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ వ్యాపార, వాణిజ్య, గృహ సముదాయ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గడువులోపు ఆస్తి పన్ను చెల్లించకుంటే 24 శాతం పెనాల్టీ ఉంటుందని తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, పన్ను చెల్లించిన వెంటనే రశీదు పొందాలని సూచించారు.

అర్బన్ కాలనీ రైల్వేగేటు మూసివేత

భువనగిరి అర్బన్, జూన్ 27 : భువనగిరి పట్టణం నుంచి అర్బన్ కాలనీకి వెళ్లే దారిలో రైల్వే గేటు మరమ్మతులు చేస్తున్నందున ఈ నెల 28 నుంచి జూలై 4వరకు మూసివేయనున్నట్లు అర్బన్ కాలనీ 1వ వార్డు కౌన్సిలర్ కుశంగుల ఎల్లమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీ ప్రజలు బస్వాపురం రోడ్డు మార్గంలోని రైల్వే బ్రిడ్జి దారి నుంచి వెళ్లాలని సూచించారు.

బారికేడ్‌ను ఢీకొని యువకుడి మృతి

మోత్కూరు, జూన్ 27 : మండలంలోని పాలడుగు వద్ద గురువారం రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన మాసంపల్లి పరశురాములు (37) బైక్‌పై వస్తూ గ్రామంలోని రామాలయం సమీపంలో జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన బారికేడ్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పరశురాములు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వాన పడుతుండడం, బైక్‌ను వేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

పాండు (ఫైల్)

భువనగిరి అర్బన్, జూన్ 27 : రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన ఉడుత పాండు (44) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ సమస్యల నేపథ్యంలో గురువారం ఇంట్లో వాళ్లతో గొడవ పడి పట్టణ పరిధిలోని రైల్వే పట్టాలపై గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకున్నట్లు రైల్వే జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ ఎస్.సత్యనారాయణ తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

రామన్నపేట, జూన్ 27 : మండలంలోని సిరిపురం గ్రామంలో గురువారం తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన పబ్బు నర్సింహ ఉదయం 9గంటల సమయంలో మైసమ్మకుంట సమీపంలో తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. నడుము భాగంతోపాటు ఇతర చోట్ల తీవ్రగాయాలు కాగా రామన్నపేట దవాఖానకు తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు.

నేడు అడ్డగూడూరు మండల సర్వసభ్య సమావేశం

అడ్డగూడూరు, జూన్ 27 : శుక్రవారం ఉదయం 11గంటలకు అడ్డగూడూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే సామేల్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఎంపీటీసీలు, మండల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.



చౌళ్లరామారంలో సీసీ రోడ్ల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

గ్రామాల అభివృద్ధికి కృషి : జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

అడ్డగూడూరు, జూన్ 27 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.9.73లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, కల్వర్టులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, ఎంపీడీఓ శంకరయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు చౌగోని సత్యంగౌడ్, పూలపల్లి జనార్దన్‌రెడ్డి, కమ్మంపాటి పరమేశ్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

రైతుల శ్రేయస్సు కోసం పాలకవర్గం పని చేయాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, జూన్ 27 : సహకార సంఘం పాలకవర్గం రైతుల శ్రేయస్సు కోసం పని చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం జరిగిన 23వ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న రూ.2లక్షల రుణమాఫీ కింద రైతులు పొందిన పంట రుణాలు మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సీఈఓ కొణతం వరలక్ష్మి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టెస్కాబ్ చైర్మన్‌ను సన్మానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

టెస్కాబ్ చైర్మన్, వైస్ చైర్మన్లను సన్మానం

యాదగిరిగుట్ట, జూన్ 27 : టెస్కాబ్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన రవీందర్‌రావు, వైస్ చైర్మన్ సత్తయ్యకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని టెస్కాబ్ కేంద్ర కార్యాలయంలో గురువారం వారిని సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రభుత్వ విప్ ఐలయ్యకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పాతగుట్ట రోడ్డును పునరుద్ధరించాలని వినతి

యాదగిరిగుట్ట, జూన్ 27 : పట్టణంలోని పాతగుట్టకు వెళ్లే రోడ్డును పునరుద్ధరించాలని సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో టాంగా కార్మికులు పట్టణంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు గురువారం వినతిపత్రం అందజేశారు. రోడ్లు గుంతలమయంగా మారి రవాణాకు తీవ్ర ఇబ్బంది అవుతున్నదని తెలిపారు. వెంటనే స్పందించిన ఐలయ్య గుంతలను పూడ్చి తాత్కాలికంగా పునరుద్ధరిస్తామని, మరో నెలలో డబుల్ రోడ్డు నిర్మించి పాతగుట్టకు వెళ్లే రోడ్డును ఆధునీకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, నాయకులు బబ్బూరి శ్రీధర్, పేరబోయిన మహేందర్, గోపగాని రాజు, ఆరె పుష్ప, కళ్లెం కాటం, గుండు అంజయ్య, కొన్నె ముత్యాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డికి సన్మానం

ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ రమేశ్

భూదాన్ పోచంపల్లి, జూన్ 27 : పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులు నూతన చైర్మన్ తడక రమేశ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రమేశ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు బ్రాంచీలను విస్తరింపజేసి ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, సభ్యులు ఏలె హరిశంకర్, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, కర్నాటి భార్గవి, గుండు కావ్య, భారత లవకుమార్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, బాలనరసింహ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగుల పింఛన్ పెంచాలి

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

యాదగిరిగుట్ట, జూన్ 27 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్లు పెంచి సకాలంలో అందజేయాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా హామీలను నెరవేర్చకపోవడం మోసపూరిత చర్యగా పేర్కొన్నారు. పదేండ్లలో అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో ఆ పార్టీకి బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోరాటానికి సిద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను గ్రామాల్లో నిల